జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 3 | ఏప్రిల్, 2025 | పేజీలు 8

## దేశ చరిత్రను తిరగరాసిన సన్న బియ్యం పథకం : ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి, ఏప్రియల్ 2, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలులో ఇచ్చిన భాగంగా నిరుపేదలకు సన్నబియ్యం అందిస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మాట ప్రకారం,ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయా నంద్ బుధవారం పట్టణంలోని 23వ వార్డు 5వ నెంబర్ రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని, భారతదేశ చరిత్రలో ఎప్పటి వరకు ఎవరు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి సాహసం చేయలదని,కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని, దీని ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు.

2 లో

అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వం

హాజరైన కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కత్తి నెహ్రూ, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు, దొరలు, మొగలాయిలను నుండి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గోప జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ , డాక్టర్ రాజశేఖర్ గౌడ్, తెలంగాణా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ, ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్, కోశాధికారి ఆంబల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు సైదులు గౌడ్ , ఊడుగు రమేష్, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ గౌడ్, బిచాల తిరుమలరావు, అధికారులు, గౌడ సంఘం నాయకులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

క్రమపద్దతిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి

చలివేంద్రాల సమర్ధ నిర్వహణకు చర్యలు

ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

3 లో

## హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలి

5లో

సిపిఎం నాయకులు, విద్యార్థుల

అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ నిరసనగా ఖమ్మం లో ర్యాలీ,దిష్టి బొమ్మ దగ్ధం

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయ భూముల వేలం పాటను ఆపాలని ప్రశ్నించిన విద్యా ర్థులు సిపి ఎం నాయకులపై పెట్టిన అక్ర మ కేసులను ఏత్తివే యాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటే శ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం డి మాండ్ చేశారు. సిపిఎం నాయకులు, విద్యార్థుల అక్ర మ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధ వారం జిల్లా కేంద్రంలో సరిత క్లినిక్ సెంటర్ వద్ద దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది.



## గ్రూప్ 1 ఆఫీసర్‌గా సెలెక్ట్ అయిన మంచాల సుజాతకు అభినందనలు



**సత్తుపల్లి, ఏప్రియల్ 2, (ప్రజా జ్యోతి)** : పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో 2012-15 విద్యా సంవత్సరంలో బిఎస్‌సిబిజెడ్‌సి పూర్తి చేసి గ్రూప్ -1 ఆఫీసర్ గా సెలక్ట్ అయిన మంచాల సుజాతను నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం అభినంధించింది. కల్లూరు మండలం పేరువంచ కి చెందిన అంజయ్య శిరోమణి దంపతుల కుమార్తె అయిన సుజాత కళాశాలలో లెక్చరర్స్ యొక్క ప్రోత్సహంతో కష్టపడి చదివి, డిగ్రీ లో సత్తుపల్లి పట్టణ ర్యాంక్ సాధించిందని, ఆనాడు కళాశాల యాజమాన్యం విద్యలో ఆమె యొక్క చురుకు దనాన్ని మరియు కష్టాన్ని గుర్తించి మెరిట్ స్కాలర్ షిప్ తో ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ఎన్నో గొప్ప గొప్ప విజయాలు సాధించిన నవభారత్ పూర్వ విద్యార్థుల మణిహారంలో తాను ఒక మణిపూసగా మారి,నవభారత్ బ్రాండ్ ను మరింత పెంచిందని దీన్ని స్ఫూర్తిగా తీస్కొని నేటి విద్యార్థిలోకం అత్యున్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డిగ్రీ విద్య తదనంతరం కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి,తన కృషిని కొనసాగిస్తూ గ్రూప్ -1 ఆఫీసర్ గా సెలెక్ట్ అయినందుకు ఆమె ను నవభారత్ డిగ్రీ కళాశాల చైర్మన్ గాదె నరసింహా రెడ్డి,కరెస్పాండంట్ జీవి లింగారెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్ ఎస్ రెడ్డి, యాజమాన్యం, టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు అభినందించారు.

## ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన ఆర్ఎం సరిరామ్



**కల్లూరు, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** : వేసవిలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండులో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు,ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు.ఆర్టీసీ సిబ్బంది బస్టాండులో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు.ప్రతి సంవత్సరం మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు దాతలు సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని,అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి నవ్యకాంత్ మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని లీటర్ నీటిలో ఒక ప్యాకెట్ కలుపుకొని నీరసంగా ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు.విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు కృషితోనే దాతలు ముందుకొచ్చి మజ్జిగ ప్యాకెట్లు కూలింగ్ మినరల్ వాటర్ అందిస్తున్నారని వారికి దాతలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి,ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,కంట్రోలర్స్ యంగల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# దేశ చరిత్రను తిరగరాసిన సన్న బియ్యం పథకం : ఎమ్మెల్యే మట్టా

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు లబ్ధి

**సత్తుపల్లి, ఏప్రియల్ 2, (ప్రజా జ్యోతి)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలులో ఇచ్చిన భాగంగా నిరుపేదలకు సన్నబియ్యం అందిస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మాట ప్రకారం,ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ బుధవారం పట్టణంలోని 23వ వార్డు 5వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని, భారతదేశ చరిత్రలో ఎప్పటి వరకు ఎవరు సన్నబియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి సాహసం చేయలేదని,కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని, దీని ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు ప్రజలు కష్టసుఖాలు తెలుసునని,వారికి ఏమి కావాలో అనుక్షణం అనుక్షణం ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు వైపే మొగ్గు చూపుతున్నారని తెలియజేశారు. త్వరలో రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్కపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వారి సహకారంతో కల్లూరు, సత్తుపల్లి హాస్పిటల్ ప్రారంభోత్సవాలు జరుగుతాయని, ఇటీవల కల్లూరు గూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు శ్రీకారం చుట్టామని అన్నారు. అతి త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు నిర్మాణ కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు,మధ్యతరగతి కుటుంబాలకు ఎక్కువ లబ్ధి చేకూరుతుందని, బి ఆర్ ఎస్ నాయకుల మాటలు విని మోసపోవద్దని, వారి అబద్ధ మాటలకు లొంగవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి



అండగా ఉండాలని, ముందు ముందు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని,ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం కచ్చితంగా అందాలనే ఉద్దేశంతో పరిపాలన సాగుతుందని అన్నారు. అదేవిధంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో వెంసూర్ మండలంలో పలుచోట్ల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఇలాంటి పథకాలను నిరుపేదల సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, రఫీ, వినుకొండ కృష్ణ,యూనిస్,గంద్ర విజయసారథి రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,దూదిపాళ్ల రాంబాబు,తోట సుజలా రాణి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** : రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆధాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్క్రూటినీ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్



లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ-వెరిఫికేషన్ చేస్తామని, సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్ధిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్

**కల్లూరు ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కండక్టర్ వి ఎస్ ఆర్ ప్రసాద్ కుటుంబాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ సాయిరాం,డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు.ముందుగా వి ఎస్ ఆర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మృతుని కుమాడునీ దగ్గర కూర్చోబెట్టుకొని ధైర్యం చెప్పి మంచిగా చదువుకోవాలని సూచించారు.మృతుని కుటుంబ సభ్యులను సంస్థ పరంగా ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.పరామర్శించిన వారిలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాంతో పాటు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు,కల్లూరు కంట్రోలర్ వెంగళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు తీర్థప్రసాదాలు, ఫొటోను అందజేశారు.





# ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## క్రమపద్ధతిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి

## చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు

## ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్ ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## లింగరాంతండాలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. బుధవారం కూసుమంచి మండలంలోని లింగారం తండా గ్రామపంచాయతీలో ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని అన్నారు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వడిత్య రామ్మూర్తి, చాట్ల పరుశురాం, బానోతు నాగేశ్వరరావు, స్థానిక డీలర్ బానోతు వీరబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు వేణు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రవి నాయక్, వడ్త్యా బాలాజీ నాయక్, లచ్చు నాయక్, శేఖర్ రెడ్డి, సీతారాములు, మంత్రు, శంకర్, శ్రీను నాయక్ తదితరులు

**గుర్వాయిగూడెంలో..**

కూసుమంచి మండలం గుర్వాయిగూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సన్నబియ్యం ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య , బానోతు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐఎన్‌టిఎస్ఓ పరీక్ష ఫలితాలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం పట్టణంలోని మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాల యందు నిర్వహించిన ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాలు వెల్లడించడం జరిగింది. ఈ ఫలితాల్లో మామిళ్ల గూడెం బ్రాంచ్ కి చెందిన 94 మంది పిల్లలు ఎంపికయ్యారు ఇందులో ఆరవ తరగతి విద్యార్థి తరుణశ్రీ మొదటి బహుమతి,నాల్గవ తరగతి విద్యార్థి శశాంత్ మూడో బహుమతి , తొమ్మిదవ తరగతి విద్యార్థిని కార్తీక సిరి నాల్గవ బహుమతి , ఐదో తరగతి విద్యార్థిని ఆరాధ్య ఐదో బహుమతి మరియు ఎనిమిదో తరగతి అకిరా నందన్ ఐదవ బహుమతి గెలుచుకోవడం జరిగింది . మిగిలిన విద్యార్థులకి 19 స్పెషల్ అండ్ కన్సోలేషన్ బహుమతులు ,16 గోల్డ్ మెడల్ , 59 కన్సోలేషన్,మెరిట్ సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ గెలుచుకోవడం జరిగింది .డైరెక్టర్ విద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను చాటడంలో కృతకృత్యులయ్యారని, ప్రతి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులను సన్నద్ధం చేయడంలో యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్, హై స్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రిన్సిపాల్ నీరజ, డీన్ సైదులు బాబు, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి,ప్రైమరీ ఇన్చార్జ్ హారిక, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జ్ మానస , విద్యార్థులు పాల్గొన్నారు.

# జోనల్ ఆఫీస్ భవనం ఏర్పాట్లు పనులు పరిశీలించిన డి ఇ ధరణి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని బల్లెపల్లి లో జోనల్ ఆఫీస్ భవన ఏర్పాటు పనులను డి ఇ ధరణి సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, మరియు నిర్ణీత సమయానికి పూర్తి చేసే విధానంపై సమీక్ష నిర్వహించారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు, కార్మికులతో మాట్లాడి, పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.

# మరణించిన కానిస్టేబుల్ కు పోలీసుల నివాళులు

**ఖమ్మం ప్రతినిధిద, (ప్రజా జ్యోతి) :** నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి క్రిష్ణా మరణ వార్త తెలుసుకున్న ఎస్సై సంతోష్, తోటి పోలీసు సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని స్వగ్రామైన వైరా మండలం రెబ్బవరంలో అంత్యక్రియలు నిర్వహించారు.



## కూసుమంచి రామాలయంకు మిల్లు యజమాని విరాళం

**రామాలయం నిర్మాణానికి రూ.2లక్షలను కమిటీకి అందించిన బిన్నీ రైస్ మిల్ యజమాని**



**కూసుమంచి, ఏప్రిల్ 2, (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని కూసుమంచి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం నిర్మాణానికి స్థానిక శ్రీవెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని అర్థిక విరాళం చేశారు. కూసుమంచి గ్రామంలో భారీ వ్యయంతో రామాలయంను పునఃనిర్మాణం చేస్తుండగా, ఆలయ నిర్మాణానికి భక్తులు, వ్యాపారులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తు న్నారు. అందులో భాగంగానే కూసుమంచి గ్రామంలోని ఎస్బీఐ బ్యాంక్ వెనుక ఉన్న శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి రాజేష్ రామాలయం నిర్మాణానికి రూ. 2లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ కి బుధవారం ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చెన్నా మోహన్, బారీ వీరభద్రంవెంకటమ్మ, బెల్లంకొండ వెంకన్న, నాగులు, వీరెల్లి వెంకటేశ్వర్లు, చంద్రయ్య, వి.వెంకన్న, నాగిరెడ్డి తదితరులు.

## శ్రీ సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**పెనుబల్లి, ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి) :** పెనుబల్లి మండల పరిధిలోని రామ చంద్ర రావు బంజర్ గ్రామంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ సీతారామ సత్సంగ సభ్యులసే ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శ్రీ సద్గురు ఫౌండేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు ధారా శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రీ సద్గురు ఫౌండేషన్ వారు ఏప్రిల్ మే రెండు నెలల పాటు మినరల్ వాటర్ తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంటారు. ఇందులో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ చలివేంద్రం బాటసారులకు, వృద్ధులకు, భక్తులకు, విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీ సీతారామ సత్సంగ మేనేజర్ కొనకాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సత్సంగ మేనేజర్ కొనకాల మధు, గ్రామ పెద్దలు యలమర్తి శ్రీనివాసరావు, కోమటి వెంకటేశ్వరరావు, ఉమ్మడి గోవర్ధన్, శ్రీకృష్ణదేవాలయ కమిటీ సభ్యులు ఇమ్మడి బాబు, చెన్ను నరసింహారావు, రామయ్య, గంప భద్ర రావు, సీతారామ సత్సంగ్ సభ్యులు యలమంచి వెంకటలక్ష్మి, కోమటి సుజాత, ఇమ్మడి రజిని, కృష్ణవేణి, బలుసుపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కేపిఆర్ 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు





**సత్తుపల్లి, ఏప్రియల్ 2 (ప్రజా జ్యోతి) :** ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా స్థాని క కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీలో 10వ తరగతి పరీక్షలుపూర్తి చేసిన విద్యార్థులకు ఆ పాఠశాల యాజమాన్యం, 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమా వేశం ఏర్పాటు చేసినారు. పదో తరగతి విద్యా ర్థుల యొక్క అనుభవాలు,విద్య ప్రణాళికలో వాళు చూపిన శ్రద్ధ అంశాలపై మాట్లాడి, రాబోయే రోజుల్లో వారందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కలగాలని ఆకాం క్షించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు ఈ విద్యాసంస్థల వరకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పాఠశాలను వదిలి వెళ్ళే క్రమంలో భావోద్వేగానికి లోనయ్యారు అత్యంత బాధతో పాఠశాల ప్రాంగణం నుంచి బయలు దేరడం,అక్కడికి వచ్చినటువంటి తల్లిదండ్రులకు ఒకింత బాధ కలిగించింది.అనంతరం ఎవరి స్వగ్రామానికి వారు తల్లిదండ్రుల సమక్షంలో చేరుకున్నారు. ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయి మంచి కోర్సులను తీసుకొని శ్రద్ధతో చది వి, ఉజ్వల భవిష్యత్తుకు కేటాయించుకోవాలని, లక్ష్యంతో చదివితే విజయం మీది అవుతుందని, ఉన్నత స్థాయిలో ఉండి, తల్లిదండ్రులకు, సమా జానికి చదివిన పాఠశాలకు,మంచి పేరు తీసుకు రావాలని అందర్నీ అభినందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల యాజమాన్యం ప్రభాకర్ రెడ్డ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర




**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** ఖమ్మం నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఖమ్మం నగరంలోని 18వ డివిజన్‌లో కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ%ా% యాత్ర ప్రాముఖ్యతను వివరించారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివి. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మరియు యావత్ దేశం తీవ్రంగా ఖండించింది. స్పీకర్ కు, ప్రధాన మంత్రికి చెప్పినా పట్టించుకోలే.. గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేసినా పట్టించుకోలే%ా % కాబట్టి నేరుగా ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనలమేరకు , మంత్రి, ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో 18 వ డివిజన్ లో యాత్రను ప్రారంభించడం జరిగింది. మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలి. గత ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే వారు అని అన్నారు. మనకు అహింస, శాంతి సిద్ధాంతాలను అలవరచిన మహాత్ముణ్ణి స్మరించుకుందాం. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, వారి ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐడియాలజీ, మహాత్మా గాంధీ సిద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రయాణానికి మార్గదర్శకాలని, వాటిని సమాజంలో బలంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా, గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు, ప్రతి బూత్, ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి, అప్రజాస్వామికంగా పాలన సాగించిందని, ఆ అవాస్తవాలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతగానో అవసరమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టబోయే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏఐసీసీ సందేశం, టీపీసీసీ ఆదేశాలను అనుసరించి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి మారుమూల గ్రామంలో ప్రచారం నిర్వహించాలని, ప్రతి కార్యకర్త కంకణబద్ధుడై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, వన్ టౌన్ ఇంచార్జి మహ్మద్ ఖాదర్,కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, మేడా వేంకటేశ్వరరావు,జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్,బాణాల లక్ష్మణ్, పట్టాభి, షేక్ పాషా, సంపటం నరసింహరావు, కందుల శ్రీనివాస్, ప్రతిభారెడ్డి, చంద్రిక, జ్యోతి, లక్ష్మి, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, మదూరి సైదారావుశివ. కుమార్, షేక్ పాషా, కందుల శ్రీను. తుపాకుల శ్రీను. కృష్ణారెడ్డి. కూరుపాటి ఉదయ్. డివిజన్ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జి ల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆ దేశాల మేరకు జిల్లా కేంద్ర ంలో ఉదయం 9.00 నుం చి 9-30 గంటల వరకు ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10-30 గంట లకు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీ వన్ రామ్, ఏప్రిల్ 14 న బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మహనీయుల జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్ని సం ఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ చేపట్టిన నాయకులు

**- సన్న బియ్యం పంపిణీపై లబ్ధిదారుల సంబురం**



**రఘునాధపాలెం : ప్రజా జ్యోతి :**కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రఘునాధపాలెం మండలం పరిధిలోని పలు గ్రామాలలో చిమ్మపూడి, కోటపాడు వేపకుంట్ల, ఆ గ్రామాలలో రేషన్ దుకాణాలు వద్ద సన్న సన్న బియ్యం కార్యక్రమాన్ని బుధవారం గ్రామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభి ంచారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జోనేబోయిన పాపయ్య , ఆత్మకమిటి చైర్మన్ దిరిశల వెంకటేశ్వర్లు,చెరుకూరి పూర్ణ ,వేపకుంట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చవగాని రామారావు, బండి నాగేశ్వరరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, కుమార్, రామారావు,సుధీర్, నాగేంద్ర,వెంక రేషన్ డీలర్ రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు పేద ప్రజలందరికీ సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలి

**సిపిఎం నాయకులు, విద్యార్థుల**

**అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ నిరసనగా ఖమ్మం లో ర్యాలీ,దిష్టి బొమ్మ దగ్ధం**




**ఖమ్మంప్రతినిధి ప్రజాజ్యోతి :** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలం పాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఏత్తివే యాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెం కటేశ్వర్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో సరిత క్లినిక్ సెంటర్ వద్ద దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. అంత కు ముందు పార్టీ జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్ నుండి నిరసన ర్యాలీ ప్రాంభమై,సరిత క్లినిక్ వరకు కోన సాగుంది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ అధ్యక్షతనజరిగిన సభలో వారు మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకు సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప ్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయిం ఐచాలని డిమా ండ్ చేశారు విద్యా ర్థు లు ప్రజల న్యాయ మైన డిమాండ్ ను ఆలోచన చేయకు ండా ప్రశ్నించిన విదా ్యర్థులను రాజకీయ పార్టీ లను నిరంకుశంతో అ ణచివేస్తుందని విమ ర్శి ంచారు. యూని వ ర్సి టీకి సంబంధించిన భూ మ ుల పై ప్రభు త్వం అడుగుపెట్టి అర్హత లేద ని అన్నారు భవిష్యత్తు లో విశ్వవి ద్యాలయా లను పరిశోధన కేంద్రా లుగా మార్చి అభివృద్ధి చేయ డం మానేసి యూనివర్సిటీలలోకి ప్రభ ుత్వం కార్పోరేట్ శక్తులను ప్రోత్సహించడం ఏమిటి అని ప్రశ్నించారు ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి హెచ్ సి యు కు అప్పగించాలని రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను కలుపుకొని దీర్ఘ కాల ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరిం చారు.యూనివర్సిటీ భూములు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఉండాలని, ఈ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి యూనివర్సిటీ మూలాలను దెబ్బతీ యొద్దని, ప్రజాస్వామ్య పద్ధతులో శాంతియు తం గా చేస్తున్న పోరాటాన్నిపోలీసులను ఉపయోగించి ఎందుకు నిర్బంధిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. ఇలాంటి నిర్బంధాల ద్వారా ఈ ఉద్యమాన్ని అణిచివేస్తామనుకుంటే భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చా కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ,ఎం. సుబ్బారావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,బండి పద్మ , జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, ఎస్ .నవీన్ రెడ్డి దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య, ఎస్ కే బషీరుద్దీన్, పార్టీ వన్ టౌన్, టూ టౌన్,3టౌన్ కార్యదర్శులు నాగుల్ మీరా, బోడ పట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్,పార్టీ కార్పో రేటర్ వెల్లంపల్లి వెంకట్రావు,జిల్లా నాయకులు ఆర్. ప్రకాష్, ఎస్.కె సైదులు, మాచర్ల గోపాల్ కే.అమరావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు పి. సుధా కర్, పాపారావు, ఎస్ కే ఇమామ్, గుమ్మడి బిక్షం, ఎస్కే ఆఫ్జల్, శ్రీమన్నారాయణ, మాచర్ల సైదులు, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్భాగం అజిత, నైరుణిస్తా బేగం,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణింధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ప్రస్తుత పరిస్థిత ులలో సైబర్ నేరాలపై మరింత అప్రమత్తంగా వుండాలని సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ అన్నారు బుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా డిఏస్పీ మాట్లాడు తూ ...నకిలీ యాప్ ల ద్వారా డబ్బు, డేటా దోచుకు ంటారని అన్నారు. బెట్టింగ్ గేము ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేసి యూజర్ల గెలుపును ప్రోత్సాహిస్తారు, డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోస ్పూరిత నియమాలను విధించి, డబ్బు విత్ డ్రా చేసుకోలేకుండా చేస్తారని పెర్కొన్నారు. వాట్సాప్ , ఇన్స్టాగ్రామ్, ఇమెయిల్ మరియు ఫేస్ బుక్ నకిలీ ఖాతాలు సృష్టించి, వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్ లో తక్కువకే యిస్తున్నట్లు నమ్మిస్తా రు.ముందుగా కొంత డబ్బు తీసుకుని, ఇంకా కొంతమొత్తం కడితేనే టికెట్స్ ఇస్తాము లేకుంటే లేదని, చివరికి బ్లాక్ మేల్ చేస్తారని అన్నారు. నేరస్తులు మీ బాస్, సీఈఓ లేదా సహోద్యోగిలా నటించి, అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడిచేయడం లేదా సున్నిత ్మైన కంపెనీ సమాచారం పొం దేందుకు ప్రయత్నించడం .బ్యా ంక్/ఆర్థిక సంస్థ మోసం - బ్యాంక్ ప్రతినిధిగా వ్యవహరిం చి, ఖాతా వివరాలు, ఓటీపీ లు లేదా ఇతర ఆర్థిక సమాచారం దొంగిలించేందుకు ప్రయత్ని స్తారు. ప్రభుత్వ ఏజెన్సీ నకిలీ కరణ %-% ఆదాయ పన్ను శాఖ, పోలీస్ లేదా ఇతర అధికార సంస్థల ప్రతినిధిగా నటించి, జరిమానాలు లేదా ఇతర ఆర్థిక లావాదేవీల పేరుతో మోసం చేస్తారు. ప్రసిద్ధ వ్యక్తులు లేదా సోషల్ మీడియా ప్రభావకులు ప్రమోట్ చేస్తున్నారని గుడ్డిగా నమ్మకుండా వారు చెప్పే ప్రకటనలను పరిశీలించి, బెట్టింగ్ ఆఫ్, మరియు ఆన్లైన్ బెట్టింగ్ విషయాలలోజాగ్రత్త వహించాలని సూచించారు. ఎల్లప్పుడు అధికారికమైన వెబ్సైట్లు లేదా అప్లికేషన్ల ద్వారా మాత్రమే టికెట్లు కొనుగోలు చేయండి. ఐపీల్ టికెట్ పేరుతో వచ్చే లింక్లను క్లిక్ చేయకండి, ఏపీకి లను డౌన్లోడ్ చేయకండి. వ్యక్తి యొక్క అధికారిక నంబరు కాల్ చేయండి.1930, ఎన్ సి ఆర్ పి పోర్టల్ మరియు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత. గురించి తెలియజేసారు, ఎవరైన సైబర్ క్రైమ్ భారీ పడితే 1930 కాల్ లేదా %ఃఃఃః. ద్వారా ఫిర్యాదు చేయండి అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ ఎస్. ఐ. రంజిత్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్, ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం ప్రిన్స్ పాల్ డా: రాజేశ్వరావ్ గారు డా :సరిత గారు , కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# యువతికి వీల్చైర్ వితరణ

**జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్**

**పెనుబల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీ లో నివాసం వుంటున్న దొంతు రమాదేవి అనే యువతి కి గత ఏడాది అనారోగ్యంతో తన రెండుకాళ్లు చచ్చుపడిపోయి కదలలేని స్థితిలో మంచానికే పరిమితమై ఇబ్బందిపడుతుంది. అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుపడిపోయిన యువతికి బుధవారం వీల్చైర్ ను వితరణగా అందజేశారు. యువతి తల్లి కి ఆనారోగ్యం, తండ్రి కూలీ పని చేస్తూ భార్య, కూతరుని పోషిస్తుండగా వారి ఇబ్బందిని చూసి వియం బంజర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ కి తెలియజేయడంతో మండాలపాడు కు చెందిన ట్రస్ట్ నిర్వహకురాలు జో నె బోయిన అన్నపూర్ణ 8 వేల రూపాయలు విలువైన వీల్చైర్ ను బుధవారం యువతి తండ్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్, భూక్య ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం




**పెనుబల్లి,ఏప్రిల్02 (ప్రజాజ్యోతి):**ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్న సిపిఎం నాయకులను పోలీసులు అక్రమరాష్ట్రలు చేశారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మనుఋఎం బంజర్ రింగ్ సెంటర్లో దగ్ధం చేశారు. ప్రభుత్వ భూములు కాపాడాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను విక్రయించేందుకు ఏర్పాటు చేసు కున్న వేలంపాటలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన సి పిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్య క్రమ ంలో పెనుబల్లి మండల సీపీఎం పార్టీ కార్యదర్శి గాయం తిరుప తిరావు, స త్యం, చిలకా రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మర్చంట్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**కారేపల్లి, ఏప్రిల్ 2, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలోని కోట మైసమ్మ పవిత్ర బ్రహ్మోత్సవాలు బుధవారం మూడవరోజు ముగింపు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం ప్రారంభించిన అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్ వాల్, ఉపాధ్యక్షులు మురళీధర్ భూతడా, కార్యదర్శి ఆర్ . జగన్నాథం మాట్లాడుతూ శ్రీ కోట మైసమ్మ పవిత్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం తమ అసోసియేషన్ తరపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, రితేష్ గోయల్, చందా వీరభద్రం, శ్యామ్ గోయల్ నారాయణదాసు లాహోటి వ్యాసాని జనార్దన్ రావు ఎలుగూరి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి ఉంటే వ్యాపారాభివృద్ధి సాధిస్తారు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రజలలో నమ్మ కం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారా లను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్ ఆకాంక్షించారు.ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయం బస్ స్టాప్ సెంటర్ లోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలని కలెక్టర్ పలకరిం చా రు.ఋోజు కలెక్టరేట్ కు వస్తూ, పోతూ చూస్తున్నాను జనం ఉంటూన్నారు. వ్యాపారం మంచిగా నడుస్తుందా, వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభి వృద్ధిలో భాగంగా బటర్ మిల్క్, లెమన్ వాటర్,ఋమిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలిం౦కోవాలని కలెక్టర్ సూచించారు. పాల ఉత్పత్తులతో నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశ గా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సలహా ఇచ్చారు. నూతన ంగా వివిధ రకాల చల్లని ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు సంతోషం అని, ప్రజలకు నాణ్య మైన పదా ర్థాలు విక్రయిస్తూ మం చి లాభా లు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. ప్లాస్టిక్ వస్తువు లను నిర్మూలి స్తూ ప్రస్తుత ఉన్న కాలాన్ని అను గుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్య తను కొనసాగిస్తూ, నమ్మకాన్ని పెంచుకో వాలని సూచించారు. ఉపాధి పొంద డమే కాక ఆర్థిక బలంతో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాం క్షించారు.టీ స్టాల్ నిర్వ హకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాయ్ ని ఆదే నాణ్యతను, రుచి కొనసా గిస్తున్నందుకు ప్రశంసి తూ అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్ ను మరి న్ని ఖమ్మంలో నెలకొల్పి మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి యూనిట్లను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాక౦లకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటు న్నారని అన్నారు. యూనిట్ కేటా యించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనేఋఅంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను అంచనా వేస్తు న్నా మని అన్నారు.మహిళలు స్వయంఋఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతోఋస్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నా రు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణం గా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహా యం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# ముగిసిన కోట మైసమ్మ పవిత్ర బ్రహ్మోత్సవాల

## అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

**కారేపల్లి,ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ తల్లి ఆలయంలో మూడు రోజు లుగా నిర్వహిస్తున్న పవిత్ర బ్రహ్మోత్సవాలు బుధవారంతో ముగి సాయి. మూడవ రోజు అయిన బుధవారం ఉదయం 8 గంటల నుండి ప్రాతఃకాల మంటప పూజలు, హెూమాలు, సూక్త మూర్తి, పవిత్ర హెూమములు, జయాధిహ మ ము, మహా పూర్ణాహుతి, పవిత్రారూ పణము, అవభ్రుద కలశ, మార్జాన ము లు, ఆశీర్వచనము, సత్కార్వము, స్వస్తి తదితర కార్యక్రమాలు బ్రహ్మశ్రీ కొడమంచిలి ఫణికుమార్ శర్మకైలాస శర్మ బృందంచే జరుపగా ఈవో, కె. వేణుగోపాల చార్యులు, ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామా రా వు విజయలక్ష్మి దంపతులు, పగడాల మోహన్ కృష్ణ మంజుల దంపతులు,పరస సనత్ కు మార్ శ్రీదేవి దంపతులు మహా పూర్ణహృతి కార్యక్రమాల్లో పాల్గొని ,ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పవిత్రోత్సవాలకు భక్తు లు అధిక సంఖ్యలో తరలి వచ్చా రు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఆలయ సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ, పరస సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సింగరేణి మర్చంట్స్ అసో సియేషన్ ఇల్లందు వారిచే మూడవ రోజు మహా నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ తాటిపల్లి సుబ్బారావు, వ్యామసాని జనార్దన్ రావు,యెలుగూరి మధు బాబు, గందే సురేష్ ,పుల్లూరు సతీష్,సైఫా రాజ శేఖర్,చందా చక్రధర్, ఇల్లందు వాసవి క్లబ్ ప్రతిని ధులు భోనగిరి రవికిం౦ణ్,కటకం సత్యేంద్ర కుమార్,తీర్థాల నాగరాజులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.





# విద్యుత్ ఉద్యోగులు విధినిర్వహణాలతో పాటు సమాజసేవలను ముందుంటారు జిల్లా విద్యుత్ శాఖ

## అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా చారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలోనూ ముందుంటున్నారని ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఖమ్మం జిల్లా విద్యుత్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి సమర్ధవంతంగా నిర్వహిస్తున్న అ న్నం సేవా ఫౌండేషన్ స్వచంద సంస్థ కు రూ .20000/- ( అక్షరాలా ఇరవై వేలు ఆర్థిక విరాళాన్ని తేదీ: 1-4-2025 నాడు అందిచామని పేర్కొన్నారు. ప్రతి నెల ఈ విరాళం వారి ఖాతాకు నేరుగా జమ చేయూట ద్వారా మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు, వితంతువులకు చేతనైన సహాయం అందిస్తున్నామని అన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందని చెప్పారు. ప్రతి నెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం అందుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అందిస్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటువంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయత్నం, భవిషత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు. చేయూత ద్వారా మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు, వితంతువులకు మొదలగు వారికి చేతనైన సహాయం అందిస్తున్నామని అన్నారు. సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారి ప్రోత్సహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందని చెప్పారు . ప్రతి నెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం అందుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అందిస్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటువంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే



సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయత్నం, భవిషత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు .

# హెచ్ సి యు పరిధిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మడం అన్యాయమైన చర్య

### తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిద్దా

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి :** హైదరాబాదులోనే సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవడం, చెట్లను ధ్వంసం చేయడం, విద్యార్థులపై దౌర్జన్యంగా చర్యలు తీసుకోవడం అన్యాయమైన చర్యలని ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజాపంద) పాలేరు డివిజన్ కార్యదర్శి, ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బందెల వెంకయ్య అన్నారు. ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ రాయల వెంకటనారాయణ భవనం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీస్ పిండిప్రోలు గ్రామంలో మాస్ లైన్ జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగినది. ఈ జనరల్ బాడీని ఉద్దేశిస్తూ బందెల వెంకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు, విద్యార్థినిల సంఘాల నిరసన చేపట్టినప్పటికీ వారిపై లాఠీచార్జి చేయడం, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టడం పోలీసులు ప్రభుత్వం నిరంకుశత్వానికి నిదర్శనం అని బందెల వెంకయ్య వ్యాఖ్యనించ్చారు. ఈ చర్యలు తక్షణమే నిలిపివేయాలని సెంట్రల్ యూనివర్సిటీ భూములను విద్యార్థులకు పర్యావరణానికి అనుకూలంగా ఉంచాలని ఆయన కోరారు. అటు సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లను కాపాడాలని ప్రభుత్వ భూములను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని వెంకయ్య అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూములను అమ్మే అధికారం కాంగ్రెస్ ప్రభుత్వానికి కానీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానీ లేదని ఇప్పటికైనా ఆ భూముల జోలికి వస్తే గత ముఖ్యమంత్రి కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 15 సంవత్సరాల నుండి వరుసగా వందలాది మంది మావోయిస్టులను బిజెపి ప్రభుత్వం నరహంతక నరేంద్ర మోడీ ప్రభుత్వాలు ఎన్కౌంటర్ల పేర్లతో ప్రజల్ని చంపటం దుర్మార్గం చర్యగా ఖండిస్తున్నామని. చనిపోయిన అమరవీరులకు విప్లవ శబ్దాంజలి ఘటించాలని బందెల వెంకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మల్లీది నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమల పాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు (ఎస్ .వి), ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి మారుతి మల్లయ్య. డివిజన్ నాయకులు కుర్ర వెంకన్న. రెంటాల యాదగిరి. పులి గుజ్జు వెంకటస్వామి. ఆరంపల వెంకన్న. భానోత్ శంకర్. వీర్ల వెంకట అప్పారావు. పగిడి కత్తుల రామదాసు. చిర్రా బిక్షం. పోతులూరి. షేక్ ఇమామ్. సైదా. షేక్ నాగుల్ మీరా. తదితరులు పాల్గొన్నారు.

# సాదిక్ అలీకి గౌసుద్దీన్ ఆర్థిక సాయం



**కారేపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి :** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు సాదిక్ అలీకి 5వేల రూపాయలను ఆర్థిక సాయాన్ని బుధవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ అందజేశారు.సింగరేణి మండల కేంద్రంలోని మసీద్ సెంటర్ నివాసి బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ, తెలంగాణ ఉద్యమ నాయకులు సాదిక్ ఆలి గత పది రోజుల క్రితం బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న గౌసుద్దీన్ ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచారు.ఇలాంటి ఇబ్బందులు వచ్చిన కుటుంబానికి అండగా ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్,భూక్య చందు నాయక్,షేక్ మోసిన్, సద్దాం, అబ్దుల్ వాహద్,షేక్ యాసిన్, ఫిరోజ్,షేక్ మైబల్లి, అమీర్, ముస్తాక్,షేక్ అజారుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం నిరసన



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి :** హైదరాబాదులో హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వేలంపాట వేయడాన్ని నిరసిస్తూ సిపిఎం నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్న ఫలితంగా నాయకుల అరెస్టు చేయడం జరిగింది. అందుకు నిరసనగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు అక్రమ అరెస్టును ఖండిస్తూ సిపిఎం నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ హెచ్సీయూ భూములను వేలంపాట వేయడం అన్యాయమని భావితరాల విద్యార్థుల కోసం ఉపయోగపడే భూమిని తీసుకోవడం అన్యాయమని ఆ యొక్క భూమిని కాపాడు కావడం కోసం విద్యార్థులు, ప్రజా సంఘాలు ఆందోళన నిర్వహస్తూ ఉంటే అక్రమ అరెస్టులు చేయటం అన్యామని అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరావు, కాంపాటి బాబురావు, పాకెట్ల సత్యనారాయణ, యాదగిరి కొమ్ము నాగేశ్వరరావు, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు సోమపొంగు, వెంకన్న, సుందర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి స్టీల్ బల్లను వితరణగా అందజేసిన కంచర్ల దంపతులు



**కారేపల్లి, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో గల కోట మైసమ్మ దేవాలయానికి హైదరాబాద్ కు చెందిన కంచర్ల వెంకటేశ్వరరావు వసంత కుమారి దంపతులు బుధవారం సుమారు 5000 రూపాయల విలువ చేసే స్టీల్ బల్లను వితరణగా పూజారి కైలాస్ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని తమకున్న దానిలో కొంత తమ బాధ్యతగా సహకరిస్తున్నామన్నారు. పవిత్ర బ్రహ్మోత్సవాలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు తమ సహకారాన్ని అందించిన సింగరేణి మర్చంట్ అసోసియేషన్ కు ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాటి సుబ్బారావు వ్యామ సాని జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 కొలువు సాధించిన రాహుల్ సన్మానించిన పీఆర్టీయూ జిల్లా బాధ్యులు

**తల్లాడ, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన తల్లాడకు చెందిన చింతా రాహుల్ ను పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు బుధవారం తల్లాడలో సన్మానించారు. ఈ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిఆర్టియు కుటుంబ సభ్యులకు ఉద్యోగం రావడం అభినందనీయం అన్నారు. ఉద్యోగ నిర్వహణలో ప్రతిష్ట పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు పి వెంకటేశ్వర రెడ్డి, ఏన్కూరు మండలం పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, ప్రముఖ పారిశ్రామికవేత్త గోపాలరావు, సీతారాములు, కుసుమ, నాగేశ్వర రావు, చింతకాని మండలం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెనుబల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**పెనుబల్లి, ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజన వీరుడు, తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వర్ధంతి సందర్భంగా పెనుబల్లి మండలం గౌడ సంఘం నాయకులు, పెద్దలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాక ముందు పోరాట యోధులను, మహనీయులను సమైక్య ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ది అని, ఆయన పోరాట పటిమను పౌరుషాన్ని ప్రతఒక్కరూ ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు పంది వెంకటేశ్వర్లు, పెద్దలు చలమాల విట్టల్ రావు, వేముల నరసింహారావు, బొర్ర కోటేశ్వరరావు, వెలివల పుల్లయ్య, చీపి వెంకటేశ్వర్లు, వంగా దామోదర్, వేముల రవికుమార్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, దొంతు మాధవరావు, మల్లెల శ్రీను, బజ్జూరి నాగేశ్వరరావు, గోదా శ్రీనివాసరావు, చెన్నారావు, చీపుకృష్ణ, చీపు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సుస్మితాను సన్మానించిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి

**తల్లాడ, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** లితల్లాడకు చెందిన గోపిశెట్టి సుస్మితకు గ్రూపు 1 ఉద్యోగం రావడం పట్ల తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి మొక్కను నాటించారు. బుధవారం తల్లాడలో ఆమె స్వగృహంలో శాలువాలతో సన్మానించి, ఆమె చేతుల మీదగా మొక్కలు నాటారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి, ఎర్రి నరసింహారావు, పాస్టర్ అజయ్ బాబు తదితరులు ఉన్నారు.



# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**పెనుబల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రములోని వివిఎం బంజర గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాఘమయి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఆదేశానుసారం వివిఎం బంజర కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ అవకాశాన్ని రేషన్ కార్డుదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వంగాముత్యాల బంజర్ 1 వ నెంబర్ మరియు 2వ నెంబర్ చౌకదుకాణల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వియం బంజర్ గ్రామపంచాయతీ, ఇందిరమ్మ కమిటీ మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చుకుంటూ రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పెనుబల్లి మండల కాంగ్రెస్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, భూక్య పుల్లయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, తేజావత్తు బాజీ నాయక్, భూక్యరాంజ, గంధం దుర్గయ్య, కవిరాజు, పెనుబల్లి మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు రామారావు, వియ్యం బంజర్ 1 రేషన్ డీలర్ తేజవత్ నరసింహులు, వియ్యం బంజర్ 2 రేషన్ డీలర్ భూక్య శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలాయపాలెం మండలంలో ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఏ బృందానికి శిక్షణ తరగతులు

## విపత్తుల నుండి రక్షణ చర్యలకు ముందస్తు కట్టడి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి :** ఖమ్మ జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా లో మండల పరిషత్ అధికారి ఆధ్వర్యంలో ఆపద మిత్రులకు ( వాలంటీర్లు) జిల్లాస్థాయిలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఒకరోజు క్షేత్ర పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండ గ్రామంలో సందర్శించి ఇక్కడ పరిస్థితిని పరిశీలించటం అవగాహన కల్పించడం జరిగింది. గత సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తారీఖున వచ్చిన వరద తాకిడికి గ్రామం మొత్తం గుర్రై నిరాశ్రయులు అయినారు ఇలాంటి శిక్షణ ద్వారా భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కొనుటకు ఉపయోగపడుతుందని జిల్లా రిసోర్స్ పర్సన్ నవాబ్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విపత్తులు వచ్చిన టైంలో ప్రజలు ఏ రకమైన రక్షణ చర్యలు తీసుకోవాలో, ఏ రకంగా సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలో అవగతం అవుతుందని ఎన్డీఆర్ఏ ఎన్డిఆర్ఎఫ్ రక్షణ బృందాలు ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు ఎక్కడి నుంచో సుదూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తుంది కాబట్టి మన జిల్లా పరిధిని బట్టి మన జిల్లాలో ఎన్ డి ఆర్ ఏ బృందాలుగా ఏర్పడి కొంతమందికి ట్రైనింగ్ ఇచ్చి ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు ముందస్తు చర్యలు చేపట్టడానికి ఉపయోగపడే విధంగా తయారు చేయటానికి ఈ ప్రాంతానికి శిక్షణ తీసుకురావడం జరిగిందని తెలియజేయడం జరిగింది విపత్తుల కాలంలో ముందస్తు చర్యలు చేపట్టడానికి ఈ శిక్షణ తీసుకున్న వారు సమాజానికి గ్రామాలకు ఉపయోగపడతారని ఇలాంటి పల్లె వాతావరణం తీసుకొచ్చి జరిగిన విపత్తులను వివరిస్తూ జరగబోయే విపత్తులకు వారు ఏ విధంగా పనిచేయవలసి ఉంటుంది అనేదానిని నిదర్శనంగా తీసుకొని వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామంలోని యువకులు అందరూ సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధీర్, ఆర్ఐ వీరయ్య, ఏపీవో నరసింహారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం, జిల్లా రిసోర్స్ పర్సన్ నవాబ్ భాషా, మురహరి, పి ఆర్ జె ఈ ప్రఫుల్ కుమార్, ఈజీఎస్ సిబ్బంది కిరణ్, మనోహర్, ఆర్ మోహన్, జల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఈఓ నవనీత సర్వేర్ అప్పారావు మెడికల్ ఆఫీసర్ హారిక, హెల్త్ సూపర్వైజర్ వినయ్ కుమారి పి హెచ్ ఎన్ నిర్మల జ్యోతి ఏఎన్ఎంలు రచ్చ సీత అనిత గ్రామ దీపికలు వేల్పుల సుశీల, చిట్టెం స్వోజ్యోతి, ఆశ, కలమ్మ, సరిత, జానీ బేగం, గ్రామ దీపికలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:** బహుజన బందవుడు బడుగుల ఆశాజ్యోతి, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని బుధవారం మండలంలోని చింతపల్లి గ్రామాల్లోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొని మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మహనీయుడు చరిత్ర చెప్పుకోవాలి అని రాబోయే తరాల అందరికీ పాపన్న చరిత్ర తెలియల న్నారు. బహుజనులను బానిసలుగా బతకడం కాదు బలంగా ఉంటేనే మనం రాజ్యాన్ని సాధించగలమని, రాజ్యం మనదే పైన అధికారం మనదే అని చెప్పి గోల్కొండ కోటపై తన జెండాను ఎగరవేసిన మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని అని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా గౌడ సంఘం యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగానీ వంశీ గౌడ్ , గౌడ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సూదగాణి హనుమంతరావు, యూత్ రూరల్ మండల అధ్యక్షుడు మండల ఏడుకొండలు గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకపోతుల నవీన్ గౌడ్, తెలంగాణా గౌడ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుధగాని ఎల్లయ్య, నాయకులు గూడ బ్రహ్మం, మేకపోతుల అంజయ్య, వీరాస్వామి, కుక్క రామ్మూర్తి, చామకూరి రామారావు, మండల వెంకటనారాయణ, చామకూరి విష్ణు, ఎనిగల్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.







# వంగా ముత్యాల బంజర గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**పెనుబల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రము లోని వంగా ముత్యాల బంజర గ్రామంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ ప్రతినిధులు, పలువురు వక్తలు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చలమాల విట్టల్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత వేముల నరసింహారావు, వేముల బాబురావు మరియు విగ్రహ కమిటీ చైర్మన్ వంగా గిరిజాపతి రావు, విగ్రహ కమిటీ సభ్యులు బజ్జూరి నాగేశ్వరరావు, మల్లెల శ్రీనివాసరావు, వంగా చంద్రశేఖర్ గౌడ్, మండల ప్రముఖులు వంగా దామోదర్ రావు, కనగాల సాంబశివరావు, కోటగిరి సుధాకర్ బాబు, బీసీ సంఘం నాయకులు కొప్పుల గోవిందరావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, పంతంగి వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నల్లమల అరుణ్ ప్రతాప్, ఎస్ టి ఎస్ సి సంఘం నాయకులు మంగు నాయక్, తడకమళ్ళ చిరంజీవి, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలు డాక్టర్ చలమాల హైమావతి, గౌడ సంఘం నాయకులు బజ్జూరి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణయ్య, వంగ వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వరరావు, వంగా సురేష్, వంగా చింపయ్య, పులిచెర్ల నాగప్రసాద్, వంగా చెన్నారావు, వంగా షణ్ముఖ కుమార్, వంగ సుభాష్ గౌడ్, దొంతు మాధవ్, వేముల రవికుమార్, పంది తిరుపతయ్య, కొనకళ్ళ వెంకటస్వామి, బెజవాడ కోటేశ్వరరావు, వేముల చిన్న బాబురావు, వేముల పండు, గోదా శ్రీనివాసరావు, మరీదు చంద్రశేఖర్, పులిచర్ల నారాయణ, షేక్ అబ్దుల్, చిట్లూరి సత్యనారాయణ, జిల్లెళ్ల ప్రసాద్, డాక్టర్ జాఫర్ అలీ పలువురు ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

